క్లుప్తంగా

సమ్మె నోటీసులు అందజేత

అడ్డగూడూరు : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 6 నుంచి పంచాయతీ కార్మికులు నిర్వహించ తలపెట్టిన సమ్మె నోటీసులను ఆ సంఘం నాయకులు మంగళవారం ఎంపీడీఓ చంద్రమౌళి, ఎంపీఓ ప్రేలతకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బాలెంల మల్లయ్య, ననుబోతు అవిలయ్య, బీరప్ప, సజ్జు, సునీల్, భిక్షం, తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): ఈ నెల 6 నుంచి పంచాయతీ కార్మికులు నిర్వహించనున్న సమ్మెకు సంబంధించిన నోటీసులను పలువురు పంచాయతీ కార్మికులు మంగళవారం ఎంపీడీఓ బండారు యాదగిరికి అందచేశారు. ఈ కార్యక్రమంలో వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు కూరెల్ల కిష్టయ్య, గౌరవ అధ్యక్షుడు పెండెం సత్యపాల్, నోముల స్వామి, రాగటి శ్రీను, సుధగాని రమేష్, కల్వల లక్ష్మయ్య, పత్తెపురం సుధాకర్, తాల్లపెల్లి నర్సయ్య పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

గుండాల : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల కనీస వేతనం రూ.19,500 ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కల్పించాలని కోరుతూ పలువురు గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం ఎంపీడీఓ జి.శ్రీనివాసులుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో రామకృష్ణ, శ్రీనివాస్, శేఖర్, పరశురాములు, ఇందిర, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

సమ్మె పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సమ్మె పోస్టర్‌ను మంగళవారం మండల కేంద్రంలో ఆ సంఘం నాయకులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జేఏసీ రాష్ట్ర నాయకుడు వడ్డెబోయిన వెంకటేశం మాట్లాడుతూ.. జూలై 6వ తేదీ వరకు గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మికు డిమాండ్లను పరిష్కరించకుంటే సమ్మెకు వెళ్తామని హెచ్చరించారు.కార్యక్రమంలో సూరారం మధు, పోలేపాక రేణుక, రాములు, స్వామి, ఎల్లయ్య, రాజు, ఆంజనేయులు, లలిత, లక్ష్మయ్య, మారయ్య, ఎల్లమ్మ పాల్గొన్నారు.

రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

మోత్కూరు : రిటైర్డ్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మంగళవారం తెలంగాణ ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎస్టీఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు కడారు రమేష్‌బాబు, బొమ్మకంటి బాలరాజు, జిట్టా భాస్కర్‌రెడ్డి, బాలేశ్వర్, బుగ్గయ్య కౌసల్య, సుధాకర్‌రెడ్డి, ఎం.అంజయ్య, భూషణశర్మ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఎస్టీఓ కమలకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అరుణ, అంజయ్య, సత్తయ్య, లక్ష్మయ్య ఉన్నారు.

రామన్నపేట : పెన్షనర్ల సమస్యలను పరిష్కరించాలని టాప్రా రాష్ట్ర ఉపాధ్యక్షుడు డాక్టర్ ఎల్.అరుణ డిమాండ్ చేశారు. తెలంగాణ ఆల్‌ఫ్రెండ్స్ అండ్ రిటైర్డ్‌పర్సన్స్ అసోసియేషన్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రామన్నపేట ఉపకోశాధికారి కార్యాలయం అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రకమిటీ సభ్యుడు కుకుడాల గోవర్ధన్, దాసరి అంజయ్య, చెరుకు సత్తయ్య, బోయ లక్ష్మయ్య పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

గుజ్జ గ్రామానికి బస్సు పునరుద్ధరణ

సంస్థాన్ నారాయణపురం: చౌటుప్పల్ -సర్వేల్ మీదుగా గుజ్జ వరకు ఆర్టీసీ బస్సును మంగళవారం పునరుద్ధరించారు. ఈ సందర్భంగా అల్లందేవిచెర్వు గ్రామస్తులు బస్సుకు స్వాగతం పలికారు. అల్లందేవిచెర్వు సర్పంచ్ సుర్వి యాదయ్య ఇటీవల నార్కట్‌పల్లి ఆర్టీసీ డిపో మేనేజర్‌కు బస్సును పునరుద్ధరించాలని వినతిపత్రం ఇచ్చారు.

మోడ్రన్ దోభీఘాట్లు నిర్మించాలి

బొమ్మలరామారం : ప్రతి గ్రామంలో మోడ్రన్ దోభీ ఘాట్లు నిర్మించాలి రజక సంఘం మండల అధ్యక్షుడు ముదిగొండ శ్రీనివాస్ కోరారు. మండల కేంద్రంలో మంగళవారం నిర్వహించిన రజక వృత్తిదారుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భరత్ కుమార్‌లు, జెల్లా మల్లేష్, నాయకులు ఎడిజర్ల భూపాల్, జూపల్లి లింగం, జూపల్లి జంగయ్య, జూపల్లి శ్రీకాంత్, జూపల్లి వెంకటేష్, చంద్రమౌళి, జెల్లా పాపులు, జూపల్లి పాండు,ఎడిజర్ల బాల్‌రాజ్, నర్సింహ, నగేష్, రాములు పాల్గొన్నారు.

దొంతోజు బ్రహ్మచారికి పలువురి నివాళి

మోత్కూరు : రాష్ట్ర సాంస్కృతిక మండలి సభ్యుడు, సినీ గేయ రచయిత మోత్కూరుకు చెందిన అభినయ శ్రీనివాస్ తండ్రి దొంతోజు బ్రహ్మచారి సోమవారం రాత్రి మృతి చెందారు. మంగళవారం జరిగిన అంత్యక్రియల్లో పలువురు ప్రముఖులు పాల్గొని బ్రహ్మచారి మృత దేహానికి నివాళులర్పించారు. సంతాపం తెలిపిన వారిలో తెలంగాణ మలిదశ అమరుడు శ్రీకాంతాచారి తల్లి కాసోజు శంకరమ్మ, వెంకటాచారి దంపతులు, మాజీ ఎమ్మెల్యే వీరేశం సతీమణి పుష్ప, ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ తాడోజు వాణి శ్రీకాంత్‌రాజ్, గిడ్డంగుల సంస్థ మాజీ చైర్మన్ మందుల సామేల్, రాష్ట్ర సాంస్కృతిక సారథి కార్యాలయం అధికారులు విజయ్‌కుమార్, శ్రవణ్‌కుమార్, కొడారి శ్రీను, రాజమౌళి, చేను విజయ, అంబటి వెంకన్న, యశ్‌పాల్, చంద్రప్రకాష్, రేలా రేలా గంగ, మల్లిక, వసంత, జంగిరెడ్డి, అనిల్, ఎస్.ఎన్.చారి, లక్ష్మీనర్సింహా రెడ్డి, మాజీ సర్పంచ్‌లు, పలువురు నాయకులు తదితరులు ఉన్నారు.

దొడ్డి కొమురయ్య ఆశయసాధనకు కృషిచేయాలి

భువనగిరి : తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు కొమురయ్య ఆశయసాధనకు ప్రతిఒక్కరూ కృషిచేయాలని భువనగిరి, నాగార్జున సాగర్ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్‌రెడ్డి, నోముల భగత్, ఎమ్మెల్సీ, రాష్ట్ర కురుమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు యెగ్గె మల్లేశం, రాష్ట్ర షీప్ అండ్ గోట్స్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు కంచర్ల రామకృష్ణారెడ్డి అన్నారు. మండలంలోని తాజ్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని, బీసీ నూతన భవనాన్ని ప్రారంభం, కుమ్మరి సంఘం భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొమురయ్య కీలక పాత్ర పోషించారన్నారు. బీసీ కులాలు అభివృద్ధికి సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మరోసారి బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలన్నారు. గ్రామ ఉప సర్పంచ్ ర్యాకల సంతోష శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ బొమ్మారపు సురేష్, జెడ్పీటీసీ బీరు మల్లయ్య, అనురాధ, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు క్యామ మల్లేష్, కార్పొరేటర్ పోచన్న, వైస్ ఎంపీపీ ఏనుగు సంజీవరెడ్డి, బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షుడు జనగాం పాండు, వలిగొండ మార్కెట్ కమిటీ చైర్మన్ కవిత, కురుమ సంఘం నాయకులు పుట్ట వీరేశం, బాలకృష్ణ, నరసింహులు, బండారు నర్సింహ, దయ్యాల నరసింహ పాల్గొన్నారు.

భువనగిరి : పట్టణ కేంద్రంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో యాదవ సంఘం జిల్లా అధ్యక్షుడు పుట్ట వీరేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేష్, ఉపాధ్యక్షుడు గుండె బోయినసురేష్, మేకల బాలకృష్ణ, రమేష్, వెంకటేష్ వెంకటస్వామి, మల్లేష్, అశోక్ పాల్గొన్నారు.

హన్మాపురంలో..

మండలంలోని హన్మాపురం గ్రామంలో గొర్రెల, మేకల పెంపకం దారుల సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో దయ్యాల నర్సింహ పాల్గొన్నారు.

భువనగిరిటౌన్ : పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో చైర్మన్ ఆంజనేయులు, కమిషనర్ నాగిరెడ్డి, వైస్ చైర్మన్ చింతల కిష్టయ్య పాల్గొన్నారు.

సుందరయ్య భవన్‌లో..

పట్టణ కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో మంగళవారం సీపీఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సీపీఎం రాష్ట్ర నాయకుడు జి. రఘుపాల్ , సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ జహంగీర్, మంగ నరసింహ, మాటూరి బాలరాజ్, దాసరి పాండు, దయ్యాల నరసింహ, మాయ కృష్ణ, ముత్యాలు, వడ్డెబోయిన వెంకటేష్ , లతీఫ్ పాల్గొన్నారు.



భువనగిరి : దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యేలు



ఆలేరురూరల్ : కొమురయ్య విగ్రహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే సునీత

వలిగొండ : తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రాజీవ్‌గాంధీ విగ్రహం వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో, మండల కేంద్రంలోని బీసీ వసతిగృహంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సునీల్, రేగు శ్రీనివాస్, నర్సింహ, మల్లేశం, శ్రీశైలం, పాండు, నరేష్, వెంకటేశం, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని చిన్న గౌరాయపల్లి గ్రామంలో మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. జనార్దన్, కొంగరి సాయిరామ్, యాదగిరి, ప్రమీల, పద్మ, లక్ష్మీనారాయణ, భాను పాల్గొన్నారు.

చౌటుప్పల్ : తెలంగాణ ఉద్యమ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని మంగళవారం కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో చిన్నం బాలరాజు, బండారు నర్సింహ్మ, కొండె శ్రీశైలం, చేవెళ్ల వెంకటేశం, చల మందరాజు, నారి బాలరాజు, సైదులు, శివశంకర్, గుండెబోయిన అయిలయ్య, చిరగోని మల్లేష్, అచ్చిని కార్తీక్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండలం కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద మంగళవారం తెలంగాణ సాయిధ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఎం.జయమ్మ, సీనియర్ అసిస్టెంట్ పాండు, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, కృష్ణవేణి పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద మంగళవారం గొర్రెల, మేకల పెంపకందారుల సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో గొర్రెల, మేకల పెంపకందారుల జిల్లా కార్యదర్శి మద్దెపురపు రాజు , జిల్లా సహాయకార్యదర్శి ఎల్లంల సత్యనారాయణ, జిల్లా కమిటీ సభ్యుడు దుర్గం అయిలయ్య, నెల్లికంటి జంగయ్య, తంగెళ్ల బుచ్చయ్య, చంద్రయ్య, కొమురయ్య, మైల ప్రకాశ్, బాతుక లింగయ్య, పర్వతాలు, రాములు, యాదయ్య, కాడే రమేశ్, బీరప్ప పాల్గొన్నారు.

బీబీనగర్ : మండల కేంద్రంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య వర్ధంతిని గొల్ల, కురుమ సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గోళి ప్రణీతాపింగళ్‌రెడ్డి, నాయకులు అయోధ్య, సోము రమేష్, గోపాల్, శేఖర్, అశోక్, శ్రీశైలం, ఐలయ్య, సత్యనారాయణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. అనంతరం బీసీ సంఘం రాష్ట్ర నాయకుడు జూకంటి ప్రవీణ్ మాట్లాడారు. కార్యక్రమంలో ఎంపీటీసీ దాచపల్లి రాజు, నాయకులు ఊట్కూరి అశోక్‌గౌడ్, సట్టు తిరుమలేష్, ఎర్ర గోకుల జస్వంత్, ఉపేందర్, మర్ల నాగరాజు, సత్యనారాయణ, వెంకటేష్‌గౌడ్, బాలస్వామి, మహీపాల్, సిద్దేశ్వర్, బీరయ్య పాల్గొన్నారు. ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆర్ జనార్ధన్, కనయ్య, బాలరాజు, భిక్షపతి, బాలయ్య, సిద్దులు పాల్గొన్నారు.

రామన్నపేట : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని మంగళవారం కురుమసంఘం, గీతపనివారల సంఘం, ప్రజాపోరాట సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పీఆర్‌పీ అధ్యక్షుడు నూనె వెంకటస్వామి, కురుమసంఘం నాయకులు మోటె లక్ష్మన్, రాజు, ఎంపీటీసీ గొరిగె రాజు, మిర్యాల మల్లేశం, మోటె మల్లేశం, వరికల్ గోపాల్, అర్రూరి సత్తయ్య, చిట్టిమల్ల శ్రవన్‌కుమార్, బాలరాజు, కందుల హన్మంత్, పిట్టల శ్రీనివాస్, విజయభాస్కర్ పాల్గొన్నారు.

గుండాల : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని మంగళవారం నిర్వహించారు. కార్యక్రమంలో బహుజన సంక్షేమ సంఘం అడ్‌హాక్ కమిటీ చైర్మన్ విజయ్, యాదయ్య, ఉపేం దర్, సోమన్న, వెంకటేష్, సురేష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం : తెలంగాణ సాయుధ పోరాటయోధుడు దొడ్డి కొమరయ్య వర్ధంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుషంగల సత్యనారాయణ, పీఏసీఎస్ చైర్మన్ గూదే బాల్ నర్సింహ, జీఎంపీఎస్ జిల్లా నాయకులు బుడుమ శ్రీశైలం, బుడుమ వెంకటేష్, కుక్కదువ్వు ఉపేందర్, బేతాల పాండు, కుమార్, శాంతచారి, శివాజీ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మండల కేంద్రంలో కురుమ యువ చైతన్య సమితి ఆధ్వర్యంలో మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నర్రి వెంకన్న, అశోక్, మంగ పర్వతాలు, నర్సింహ, లింగం, బీరయ్య పాల్గొన్నారు.

మోత్కూరు : అల్లూరి సీతారామరాజు, తెలంగాణ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్యల ఆశయ సాధనకు ప్రతిఒక్కరూ కృషి చేయాలని బీసీ రిజర్వేషన్ సాధన సమితి రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు బుర్ర శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతి, అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్, పట్టూరి భద్రయ్య, పురుగుల నర్సింహ, బోడ భాస్కర్, బుంగ యాదయ్య, కె.జనార్దన్, పాండు, సైదులు, దేవస్వామి పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలి

ఆలేరురూరల్ : దొడ్డి కొమురయ్యను ఆదర్శంగా తీసుకోవాలని ఎమ్మెల్యే గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో దొడ్డి కొమురయ్య వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మదర్ డెయిరీ చైర్మన్ శ్రీకర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, పట్టణ అధ్యక్షుడు మల్లేషం, కురుమ సంఘం అధ్యక్షులు ఎగ్గిడి లక్ష్మణ్, పల్లా వెంకట్‌రెడ్డి, వెంకటయ్య, వెంకటేష్ పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం

భువనగిరిటౌన్ : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు మంగ ప్రవీణ్ , సురుపంగ చందు, పాండాల శరత్, ఎండీ. అసాద్, బన్నీ, ఉగ్గి ప్రసాద్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్, ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో మంగ ప్రవీణ్, రాచకొండ భార్గవ్, పున్న శివప్రసాద్, నవీన్, గౌతం శ్రావణ్, దిలీప్, సందీప్, శ్రీధర్, శివ, రాహుల్, వికాస్ పాల్గొన్నారు.

మోత్కూరు : పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్ , ఫీజు రీయింబర్స్‌మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం మోత్కూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సీఎం కేసీఆర్ దిష్టి బొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా ఉపాధ్యక్షుడు అంబేద్కర్, నగేష్, సాయిప్రసాద్, శ్రీనివాస్, రామచంద్రు గౌడ్, వెంకన్న పాల్గొన్నారు.



సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న ఎన్ఎస్‌యూఐ నాయకులు

రాజాపేట : రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను విడుదల చేయాలని ఎన్ఎస్‌యూఐ జిల్లా కార్యదర్శి ముడావత్ రవీందర్ చౌహాన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని గాంధీ సెంటర్‌లో విద్యార్థులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని పోలీసులు అడ్డుకున్నారు.

మోటకొండూర్: విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో మంగళవారం సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి సిరబోయిన మల్లేష్‌యాదవ్, రేగు రమేష్, నాగరాజు, జంగవెల్లి జహంగీర్, భాస్కరుణి రఘునాథరాజు, భువనగిరి ఎల్లయ్య, మహేష్, పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

నూతన కమిటీ ఎన్నిక

రాజాపేట : మండల పరిధిలోని గ్రామ పంచాయతీ సిబ్బంది నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బానోతు వసంత, గౌరవ అధ్యక్షురాలిగా వేముల హేమలత, సభ్యులుగా ఎడ్ల రాము, లక్ష్మణ్, కోయ కనకయ్య, పెద్దోళ్ల వరలక్ష్మి, రేణుక, రాజయ్యలను ఎన్నుకున్నారు.

ఆర్థికసాయం అందజేత

వలిగొండ : మండలంలోని రెడ్లరేపాకలో ఇంటి పైకప్పు లేచిపోయిన బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి పంపిన ఆర్థికసాయాన్ని మంగళవారం స్థానిక నాయకులు అందజేశారు. గ్రామానికి చెందిన రామిడి మల్లారెడ్డికి రూ.50వేలు, కొమ్ము నరేష్‌కు రూ.50వేలు, పాక్షికంగా దెబ్బతిన్న జువ్వగాని నారాయణకు రూ.25వేలు, కందుల నర్సింహకు రూ.25వేలు, కందుల అంజయ్యకు రూ.25వేలు అందజేశారు. కార్యక్రమంలో నోముల మల్లేష్, రేపాక సందీప్‌రెడ్డి, శంకర్, అశోక్, శ్రీనివాస్‌రెడ్డి, జహంగీర్, శ్రీను పాల్గొన్నారు.

మన ఊరు– మన బడి పనుల పరిశీలన

బీబీనగర్: మండలంలోని ముగ్దుంపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో జరుగుతున్న మన ఊరు– మనబడి పనులను మంగళవారం ఎంపీపీ యర్కల సుధాకర్‌గౌడ్ పరిశీలించారు. అదే విధంగా బాగ్దాయార గ్రామంలో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించారు.

వాటర్ ఫిల్టర్ ప్రారంభం

రామన్నపేట : మండలకేంద్రంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతిగృహంలో ఏర్పాటు చేసిన వాటర్ ఫిల్టర్‌ను ఎంపీపీ జ్యోతీబలరాం మంగళవారం ప్రారంభించారు. ఆమె వెంట వసతిగృహ అధికారిని రాజాలుబాయి, నర్సింహ పాల్గొన్నారు.

ఇళ్ల క్రమబద్ధీకరణకు సహకరించాలి

మోటకొండూర్: ఇళ్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారు విచారణకు వచ్చిన అధికారులకు సరైన పత్రాలు చూపించి సహకరించాలని స్పెషల్ టీమ్ అధికారులు సునీల్, మనోహర్‌లు అన్నారు. మంగళవారం ఇళ్ల క్రమబద్ధీకరణకు దరఖాస్తు చేసుకున్న వారి ఇంటింటికీ తిరిగి విచారణ చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ సునీల్, నరేంద్రాచారి, మొగులయ్య, అంజయ్య, అనిల్ ఉన్నారు.

విత్తన, ఎరువుల దుకాణాల్లో తనిఖీలు

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలోని అన్నపూర్ణ, అన్నదాత ఫర్టిలైజర్, శ్రీ కనకదుర్గ ట్రేడర్స్, మన గ్రోమోర్ సెంటర్, జూలూరు పీఏసీఎస్ కేంద్రాల్లో మంగళవారం ఏడీఏ వెంకటేశ్వరరావు తనిఖీలు నిర్వహించారు. ఆయా షాపులలో ఉన్న విత్తనాలు, ఎరువులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి, వలిగొండ మండలాల వ్యవసాయ అధికారులు ఏజాజ్ అలీఖాన్, అంజనీ దేవి పాల్గొన్నారు.

ఫిర్యాదుపై విచారణ

ఆత్మకూరు(ఎం) : మండలంలోని తిమ్మాపురం గ్రామానికి చెందిన వృద్ధుడు నోముల లక్ష్మీనర్సింహారెడ్డి తన కొడుకు విఠల్‌రెడ్డి కోడలు, మనుమళ్లు వేధిస్తున్నారని ఇటీవల భువనగిరి ఆర్డీఓకు, మండల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. అతడి ఫిర్యాదు మేరకు మంగళవారం సీనియర్ సిటిజన్స్ జిల్లా అసోసియేషన్ ట్రిబ్యునల్ వై.వెంకటేష్, నర్సింగరావు గ్రామాన్ని సందర్శించి విచారణ జరిపారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

రాజాపేట : చేనేత కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండలంలోని రఘునాథపురం సర్పంచ్ గాడిపల్లి శ్రవణ్ మంగళవారం చేనేత జౌళిశాఖ జాయింట్ డైరెక్టర్ ఇందుమతికి వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో గౌరాయపల్లి సర్పంచ్ సిరికొండ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ గుర్రం సిద్దిరాములు పాల్గొన్నారు.

మౌలిక వసతులు కల్పించాలి

వలిగొండ : ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు వేముల నాగరాజు అన్నారు. మంగళవారం మండలంలోని లోతుకుంటలోని ఆదర్శ పాఠశాలను ఆయన సందర్శించారు. కార్యక్రమంలో ఫర్దీన్, మనోజ్, మహేందర్, విష్ణు పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి : ఎంపీపీ

రామన్నపేట : అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేయాలని ఎంపీపీ కన్నెబోయిన జ్యోతీ అన్నారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన మండల సర్వసభ్య సమావేశంలో పాల్గొని మాట్లాడారు. అభివృద్ధి పనుల్లో నాణ్యత లోపించకుండా అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని ఆదేశించారు. సమాచారం లేకుండా సర్వసభ్య సమావేశానికి గైర్హాజరైన అధికారులపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. అంతకుముందు యాదాద్రి జిల్లాకు మంజూరైన మెడికల్ కళాశాలను రామన్నపేటలో ఏర్పాటు చేయాలని మండల సర్వసభ్య సమావేశంలో తీర్మానించారు. రామన్నపేటలో మెడికల్ కళాశాలను ఏర్పాటు చేయడం వల్ల పరిసర ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందుతాయని పలువురు సభ్యులు అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా గ్రామాల్లో నెలకొన్న సమస్యలను పలువురు సభ్యులు సభ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సమావేశంలో తహసీల్దార్ అశోక్‌రెడ్డి, ఎంపీడీఓ గాదె జలేందర్‌రెడ్డి, వైస్‌ఎంపీపీ నాగటి ఉపేందర్, ఎంపీటీసీలు ఎండీ రెహాన్, బడుగు రమేష్, మడూరి జ్యోతి, దోమల సతీష్, గొరిగె నర్సింహ, హర్షిని, గోగు పద్మ, గాదె పారిజాత, పూస బాలమణి, సర్పంచ్‌లు గుత్తా నర్సింహారెడ్డి, ఉప్పు ప్రకాష్, సోమయ్య, సుజాత, సోమ య్య, మార్కెట్ వైస్ చైర్మన్ శ్రీనివాస్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీపీ జ్యోతి

ఘనంగా అల్లూరి సీతారామరాజు జయంతి

సంస్థాన్ నారాయణపురం: మండలకేంద్రంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను మంగళవారం సీపీఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి దుబ్బక భాస్కర్, చిలువేరు ఆంజనేయులు, పల్లె మల్లారెడ్డి, మొగుదాల సత్తయ్య, యాదగిరి, చంద్రయ్య, నాగరాజు, గాలయ్య, మల్లారెడ్డి, రాములు, మల్లయ్య, వీరయ్య, అంజనేయులు పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండలంలోని కొరటికల్ గ్రామంలో అల్లూరి సీతారామరాజు జయంతి మంగళవారం ఘనంగా నిర్వహించారు. అల్లూరి సీతారామరాజు యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోల సత్తయ్య, పాల సంఘం చైర్మన్ బావనాఋషి పాల్గొన్నారు.


అడ్డగూడూరు : మండలంలోని లక్ష్మీదేవికాల్వ గ్రామంలో మంగళవారం అల్లూరి సీతారామరాజు జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ అంజయ్య, ఉపసర్పంచ్ గంగరాజు, ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్రరమేష్, నాగమణి శ్రీను , వీరమ్మ, గీతారాణి, శ్రీనివాసచారి, పాల్గొన్నారు.



మోత్కూరు : అల్లూరి సీతారామరాజు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మోత్కూరు : అల్లూరి సీతారామరాజును యువత ఆదర్శంగా తీసుకోవాలని ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు వాణిశ్రీకాంత్‌రాజ్ అన్నారు. మంగళవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఆరాధ్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, కొండారం సర్పంచ్ ఆచారి, ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు గజ్జి రవి, బుంగపట్ల యాకయ్య, ఎలిమినేటి జహంగీర్, దబ్బెటి సోంబాబు గౌడ్, కల్వల నరేష్, నాగార్జున్‌రెడ్డి, కాంబోజు భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

కేంద్ర పథకాలను వివరించాలి



సమావేశంలో మట్లాడుతున్న హరిశంకర్‌గౌడ్

ఆలేరురూరల్ : కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సుదగాని హరిశంకర్‌గౌడ్ అన్నారు. మంగళవారం పట్టణంలో బడుగు జహంగీర్ అధ్యక్షతన నిర్వహించిన పట్టణ కార్యవర్గ సమావేశానికి ఆయన హాజరై మాట్లాడారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ చెరిగె శ్రీనివాస్, ఆలేరు పట్టణ విస్తారక్ దీపక్‌కుమార్ తివారీ, సంగు భూపతి, మల్లయ్య, బందెల సుభాష్, వీరేషం, రవి, వనజారెడ్డి, దరశథ, మహేష్, ఆంజనేయులు, శంకర్ పాల్గొన్నారు.

రామన్నపేట : మోదీ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ఇంటింటికి వివరించాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పాశం భాస్కర్, పార్టీ పరిశీలకురాలు మైత్రీగౌడ్ తెలిపారు. మహాజన సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి నకిరేకంటి మొగులయ్య, మండల అధ్యక్షుడు తాటిపాముల శివకృష్ణ, సురేష్, ప్రభాకర్‌రావ్, వనం అంజయ్య, పల్లపు దుర్గయ్య, మల్లికార్జున్, లక్ష్మణ్, సైదులు, బాబురావు, లింగస్వామి పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం) : రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ గెలుపు ఖాయమని ఆ పార్టీ రాష్ట్ర నాయకుడు పడాల శ్రీనువాస్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన మేరా బూత్ సబ్‌సే మజ్బూత్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తడిసిన మల్లారెడ్డి, అబ్బయ్య, సుర్వి శ్రీనువాస్, ఇంద్రారెడ్డి, గజరాజు కాశీనాథ్, భిక్షపతి, రవీందర్ పాల్గొన్నారు.

మోత్కూరు : మోత్కూరు మున్సిపల్ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల్లో జన సంపత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం బీజేపీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీని నిర్వహించారు. కార్యక్రమంలో విస్తారక్ బోనం రాంరెడ్డి, రైల్వే బోర్డు మెంబర్ కె.నాగార్జున్‌రెడ్డి, శ్రీనివాస్, బయ్యని రాజు, సందీప్ సోమయ్య ఉన్నారు.

కలెక్టరేట్ ఎదుట ధర్నా

భువనగిరిటౌన్ : విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం అదనపు కలెక్టర్ దీపక్‌తివారీకి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో మణికంఠ, బోడ బుచ్చిబాబు, శివకుమార్, సాయికుమార్, భరత్, సంజయ్, వేణు సాయికిరణ్, వేణు, సాయిరాం ,బాలు, రాహుల్ ,నితిన్, శివ పాల్గొన్నారు.

పంట రుణాలు మాఫీ చేయాలి

ఆలేరురూరల్ : పంట రుణాలు మాఫీ చేయాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ అన్నారు. మంగళవారం ఆలేరు పట్టణ కేంద్రంలో ఆ పార్టీ సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో శాంతి ఆంజనేయులు, చౌడబోయిన పరుశరాములు, బొడ్డు ఆంజనేయులు, కొరుటూరి శ్రీనివాస్, ఉప్పలయ్య, బీరప్ప జాహంగీర్, నర్సింహులు రవి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

పేస్కేల్ అమలు చేయాలి

అడ్డగూడూరు : వీఆర్ఏలకు పేస్కేల్ అమలు చేయాలని వీఆర్ఏ హక్కుల సాధన సమితి రాష్ట్ర కో చైర్మన్ దాసరి వీరన్న డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడారు. కార్యక్రమంలో యాదగిరి, బాలస్వామి, వీరస్వామి, స్వామి వెంకన్న, క్రిష్ణ పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా రమేష్

సంస్థాన్ నారాయణపురం: కాంగ్రెస్ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడిగా కరెంటోత్ రమేష్‌ను నియమిస్తూ ఎస్టీ సెల్ విభాగం జిల్లా కమిటీ అధ్యక్షుడు దానవత్ భాస్కర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. భాస్కర్‌కు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల ఇంద్రసేనారెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్ లు నియామకపత్రం అందజేశారు.

రాష్ట్ర కన్వీనర్‌గా ఎస్‌కే చాంద్

రామన్నపేట : తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మైనార్టీ విభాగం రాష్ట్ర కన్వీనర్‌గా రామన్నపేటకు చెందిన ఎస్‌కే చాంద్‌ను నియమిస్తూ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు శ్రీనివాస్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులను చైతన్య పరుస్తూ, సంక్షేమ బోర్డు సాధనకోసం ఉద్యమిస్తానని తెలిపారు.

పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా సాయికిశోర్

సంస్థాన్ నారాయణపురం: పద్మశాలి యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా మండల కేంద్రానికి చెందిన విడెం సాయికిశోర్‌ను నియమిస్తూ ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దోర్నాల గజేందర్ మంగళవారం ఉత్వరులు జారీ చేశారు.

జిల్లా కమిటీలో పలువురికి చోటు

మోత్కూరు : తెలంగాణ ప్రాంత పద్మశాలి సంఘం జిల్లా నూతన కార్యవర్గంలో మోత్కూరుకు చెందిన పలువురికి చోటు లభించింది. మోత్కూరుకు చెందిన కూరపాటి రాములు జిల్లా ఉపాధ్యక్షుడిగా, సహాయ కార్యదర్శిగా ఎలగందుల సత్యనారాయణ, చేనేత విభాగం జిల్లా ఉపాధ్యక్షుడిగా పసునూరి యాదయ్య, చేనత విభాగం ప్రధాన కార్యదర్శిగా వంగరి రాములు, జిల్లా సహాయ కార్యదర్శిగా పసునూరి లక్ష్మి ఎన్నికయ్యారు.

క్విజ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

రామన్నపేట : ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కల్పించడంలో భాగంగా ఆర్‌బీఐ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన జిల్లా స్థాయి క్విజ్ పోటీల్లో వెల్లంకి ఉన్నతపాఠశాల పాఠశాలకు చెందిన టి. జ్ఞానేశ్వర్, కె.తరుణ్‌లు పాల్గొని 34పాయింట్లు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారు. ప్రతిభ కనబరిచిన వారిని ప్రధానోపాధ్యాయుడు సత్తిరెడ్డి, గైడ్‌టీచర్ సీనారెడ్డి అభినందించారు.

మోత్కూరు : ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు జిల్లా కేంద్రంలో నిర్వహించిన క్విజ్ పోటీలలో మోత్కూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు బుంగపట్ల అర్జున్, ఎడవెల్లి ధనుంజయ్‌లు పాల్గొని ద్వితీయ బహుమతి గెలుచుకున్నారు. ఆర్‌బీఐ, ఎల్‌డీఓ, ప్రశాంత్, ఓజస్వి లీడ్ బ్యాంక్ చీఫ్ మేనేజర్ కె.శ్రీరామకృష్ణ చేతుల మీదుగా రూ.4 వేల నగదు బహుమతిని, ప్రశంసపత్రం అందుకున్నారు. విద్యార్థులను జిల్లా గవర్నమెంట్ ఎగ్జామ్స్ అసిస్టెంట్ కమిషనర్ కృష్ణారెడ్డి, ఎంఈఓ శ్రీధర్, ప్రధానోపాధ్యాయుడు రాంప్రసాద్, గైడ్ దుర్గాప్రసాద్ అభినందించారు.

కాలేరు రాధాకిషన్ వర్ధంతి

భువనగిరిటౌన్ : పట్టణంలోని భాగాయత్ స్కూల్‌లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాలేరు రాధాకిషన్ 2వ వర్ధంతిని నిర్వహించారు. కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి పోత్నక్ ప్రమోద్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం జిల్లా అధ్యక్షుడు షేక్ మజర్ పాషా, నాయకులు బెండ లాల్ రాజ్, జిట్టా మల్లరెడ్డి, అమనాథ్, సాల్వేరు ఉపేందర్, శివ కుమార్, రమేష్, కల్యా నాగరాజు, సోమ రవీందర్‌రెడ్డి, గంగిశెట్టి నాగరాజు, హరి రాజు పాల్గొన్నారు.

గుర్తింపుపత్రాలు ఇవ్వాలి

భువనగిరి : ఆర్ఎంపీలకు, పీఎంపీలకు గుర్తింపు పత్రాలు ఇవ్వాలని సుశృత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య గౌడ్ అన్నారు. భువనగిరి పట్టణంలో మంగళవారం సుశృత గ్రామీణ వైద్యుల సంఘం కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షుడు అనంతరావు, నల్లగొండ జిల్లా అధ్యక్షుడు చారి, చెన్న కేశవ పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన మర్ల మధుకు మంజూరైన రూ.1.50లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు దోనూరి జైపాల్‌రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ నమోదు కేంద్రం ప్రారంభం

మోటకొండూర్: మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ వద్ద ఏర్పాటు చేసిన ఆధార్ నమోదు కేంద్రాన్ని సర్పంచ్ వడ్డెబోయిన శ్రీలత మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భూమయ్య, శ్రీకాంత్, నాగరాజు, మొగులయ్య ఉన్నారు.